సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragna71@gmail.com
బుధవారం 19 జూన్ 2024
పేజీలు 8






ఏపిపిఎస్‌సి
గ్రూప్-2 మెయిన్స్

# వాయిదానా..? జరిగేనా..?

## TGPSC గ్రూప్-1 (ప్రిలిమినరీ) జనరల్ స్టడీస్-2024









# APPSC గ్రూప్-2 మెయిన్స్:వాయిదానా..? జరిగేనా..?

ప్రతిసారీ పోటీ పరీక్షలకి ప్రిపేర్ అయ్యేటపుడు ఏదో ఒక సమస్య ఉద్యోగార్థులను పట్టి పీడిస్తుంది. ప్రశాంతంగా ప్రిపేరవ్వనివ్వదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారింది కాబట్టి పరీక్షలు అవి ఏవయినా గానీ గ్రూప్-2 మెయిన్స్, గ్రూప్-1 మెయిన్స్ లాంటివి వాయిదా పడుతాయన్నది అత్యధికుల అభిప్రాయం. పరీక్షలు వాయిదా కావాలి అన్నవారు బేసిక్‌గా ఫ్రెషర్స్ మరియు ఎలక్షన్ డ్యూటీలంటూ చేసి అలసిపోయి ఉన్న టీచర్లు మరియు పోలీసులు అని చెప్పవచ్చును. దానికి తోడు నిజానికి గ్రూప్-2 మెయిన్స్‌లో సైన్స్ & టెక్నాలజీ కొత్త సబ్జెక్టు కాబట్టి దానికొరకయినా ప్రిపరేషన్ కొరకు సమయం గట్టిగా అవసరం అని మరికొందరు భావిస్తున్నారు. ప్రభుత్వం మారింది కాబట్టి ఎ.పి. ఎకానమీని మళ్ళీ కొత్తగా చదవాల్సి ఉంది కదా! కనుక పరీక్ష వాయిదానే మంచిదని కొందరు ఉద్యోగార్థుల అభిప్రాయం.

మరికొంతమంది అయితే ఒకడుగు ముందుకేసి ఎగ్జాం క్యాన్సిల్ అవుద్దంట అంటూ పుకార్లు కూడా లేపుతున్నారు. ఇన్నింటి గందరగోళాల మధ్య సగటు విద్యార్థి చదివేదెలా? జాబ్ సాధించేది ఎలా?

మీరు గమనించారా? తెలంగాణా రాష్ట్రంలో గ్రూప్‌వన్ ప్రిలిమ్స్ ముచ్చటగా మూడోసారి జరిగింది. మళ్ళీ మళ్ళీ రాయడానికి ఉద్యోగార్థులకు ఎంత ఓపిక ఉండాలి?! వ్యవస్థ అలా ఉంది. నేను కూడా తొలుత జె.ఎల్.కావడానికి మూడుసార్లు పరీక్ష రాయవలసి వచ్చింది. కారణం ప్రకటించిన తేదీకి పరీక్ష జరగక పోవటం వల్ల మూడుసార్లు వాయిదా పడింది. దీనివల్ల ప్రిపరేషన్ చేసే ఉద్యోగార్థుల్లో ఆసక్తి సన్నగిల్లుతుంది. ఫస్ట్‌సారి ఎగ్జాం తేదీకి ఉద్యోగార్థులు ఉరకలెత్తే ఉత్సాహంతో ప్రిపేరవుతారు. కానీ పరీక్ష జరగకపోయేటప్పటికి నిరాసక్తత వారిని ఆవరిస్తుంది. అలానే రెండోసారి పరీక్ష రాయడానికి మొదటిసారి పరీక్ష రాయడానికి సిద్ధపడినవారు రాయరు. కనుక ఈసారి పరీక్ష రాయడానికి కొత్తవాళ్ళు వస్తారు. అంటే దరఖాస్తు చేసుకొని మొదటిసారి ఏవేని కారణాల రీత్యా రాయని వారు అన్నమాట. ఇక రెండోసారి కూడా వాయిదా పడిందనుకోండి మరి మూడోసారి పరీక్ష రాసేవారు ఎవరనుకుంటారు? మళ్ళీ కొత్తవారు. ముచ్చటగా మూడోసారి రాసిన బ్యాచ్ ఉద్యోగాలకి ఎంపిక అవుతారు. కానీ నిజానికి మొదటిసారి పరీక్ష రాయటానికి వచ్చిన వారికి జాబ్స్ రావాలి. కానీ వాయిదాల పరంపర వల్ల చివరిసారిగా ప్రిపేరయిన వారు ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలయితే ఏదో ఒక జాబ్ సాధించారు కానీ ఎంత విలువయిన సమయం పోయింది?

ఆంధ్రాలో కొత్త ప్రభుత్వం రావడం వలన మెయిన్స్ పరీక్షలు వాయిదా పడే అవకాశం ఉందనుకుంటున్నారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వడం ఆలస్యం చేసింది. కానీ పరీక్ష మాత్రం చెప్పిన తేదీకి పెట్టేసింది. ఏ ఒక్క పరీక్షను గత ప్రభుత్వం వాయిదా వేయలేదు. గ్రూప్-2 ప్రిలిమ్స్ వాయిదా వేయమని ఎంతగా అభ్యర్థించినా పరీక్ష

**ఆంధ్రాలో కొత్త ప్రభుత్వం రావడం వలన మెయిన్స్ పరీక్షలు వాయిదా పడే అవకాశం ఎక్కువగా ఉందనుకుంటున్నారు. పరీక్షలు వాయిదా కావాలి అనేవారు బేసిక్‌గా ఫ్రెషర్స్ మరియు ఎలక్షన్ డ్యూటీలంటూ చేసి అలసిపోయి ఉన్న టీచర్లు , పోలీసులు అని చెప్పవచ్చును. దానికి తోడు నిజానికి గ్రూప్-2 మెయిన్స్‌లో సైన్స్ & టెక్నాలజీ కొత్త సబ్జెక్టు కాబట్టి దాని ప్రిపరేషన్ కొరకు సమయం గట్టిగా అవసరం అని మరి కొందరు భావిస్తున్నారు.**



పెట్టేసారు. కానీ వాయిదా వేయలేదు. కాగా గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ప్రకటన తేదీ జులై 28. ఇంకా నెలన్నర సమయం ఉంది. ఒకరకంగా ఇది పెద్ద సమయమే. కానీ ఎక్కువగా మెయిన్స్‌కి టీచర్లు, పోలీసు శాఖలో పనిచేస్తున్న వారున్నారు. వీరిద్దరూ ఎన్నికల డ్యూటీలు చేసి ఉండటం వల్ల వాయిదా కావాలనే వాదన వీరినుండి ఎక్కువగా వినపడుతున్నది.

**సిలబస్ నాలుగు పేపర్లు...**

అయితే మనం ఇపుడు సిలబస్ వద్దకు వద్దాం. మళ్ళీ చెపుతున్నానని అనకండి. సిలబస్ 2023 ఏప్రిల్ 27వ తేదీన వచ్చింది. నాలుగు పేపర్లు. ఇందులో ఎ.పి. హిస్టరీ, పాలిటీ చదివేసి పెట్టుకోవచ్చు. ఇక ఎకానమీ ఇండియన్ ఎకానమీ చదివేసి పెట్టుకోవచ్చు. కొత్తదల్లా సైన్స్ & టెక్నాలజీ. దీనికొరకు కష్టపడాలి. మార్కెట్‌లో ఒక మంచిబుక్ అంటూ ఉందో లేదో తెలియదు. ప్రిలిమ్స్‌లో ఆ పుస్తకం, ఈ పుస్తకం అని సొసైటీని చదివి కనీసంలో కనీసం పది మార్కులు సాధించటం కూడా గగనం అయింది. హిస్టరీ, జాగ్రఫీ బతికించినాయి. ఇదెలా ఉంటుందంటే, మనం చదివేదేమో ఒకటి, అక్కడ అడిగేదేమో మరొకటి. ఈ రెండిటి మధ్యలో మనం కళ్ళు తేలవేయడం జరుగుతుంది. కనుక పరీక్షకి అంతా ప్రిపేరయిపోయాం అనుకోవటానికి వీలు లేదు. ఎంతోకొంత మిగిలే ఉంటుంది. ఆ మిగిలినది ఒకవేళ పరీక్ష వాయిదా పడితే ప్రిపరేషన్ కింద ఉపయోగించుకోవాలి.

చంద్రబాబునాయుడుగారి నూతన ప్రభుత్వం ప్రతి డిపార్టుమెంటుని ప్రక్షాళన చేయు దిశగా ఆలోచన చేస్తోంది. ఈ ప్రయాణంలో ఎ.పి.పి.ఎస్.సి. కూడా ఖచ్చితంగా ప్రక్షాళన జరుగుతుంది. ఈ వార్త మనకు అందటానికి కొంత కాలం పడుతుంది. ఎలాంటి ప్రక్షాళన జరిగినా అది కక్ష సాధింపు చర్యలాగా లేకుండా నిజానికి ఉద్యోగార్థులకి ఉపయోగపడాలి. ప్రస్తుత ప్రభుత్వం ఇదే చేస్తుంది అనుకుంటున్నాను. ఎందుకంటే లక్షలాది ఉద్యోగార్థులు వేలల్లో ఉద్యోగాల సాధనకు వేచి ఉన్నారు. పథకాలు ఓకే, కాని కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం లభిస్తే ఆ కుటుంబ చరిత్ర మారిపోతుంది కదా! ప్రభుత్వాలు ఇది ఆలోచించాలి. నూతన ముఖ్యమంత్రి రాగానే సుమారు పదిహేడువేల డిఎస్సీ పోస్టులపై తొలి సంతకం చేసారు. చాలా సంతోషం.

ఇంత చదివాము కానీ, ఇంతకీ గ్రూప్-2 మెయిన్స్ వాయిదా పడుతుందా? లేదా? అని మీరు మళ్ళీ మొదటికే వచ్చారని నాకు తెలుసు. మనమందరం ఎ.పి.పి.ఎస్సీకి ఒక విన్నపం చేద్దాం! ఎగ్జాం వాయిదా పడేదీ లేనిది అదేదో ఒక నెల రోజుల ముందు చెప్పేస్తే ప్లాన్ చేసుకోవటానికి ఉంటుంది. అభ్యర్థుల్లోనూ టెన్షన్ తగ్గుతుంది. ప్రిపరేషన్ సాఫీగా సాగిపోతుంది. నేను నిన్ననే (ఈ ఆర్టికల్ రాసే రోజుకి) మన ఎం.ఎల్.సి. శ్రీ చిరంజీవి గారికి ఫోన్ చేసి అడిగాను. మెయిన్స్ వాయిదా పడుతుందాలేదా? అని. తాను అన్నారు. 'డిస్కషన్ చేద్దాం!' అని. కనుక చూద్దాం. ఎలా అయితే అలా సిద్ధం అయిపోవటం మంచిది కదా! అని నా అభిప్రాయం. మీకు విషయం తెలుసా! మెయిన్స్ దగ్గరయ్యే కొద్దీ చాలామంది అభ్యర్థులు యూటర్న్ తీసుకుంటున్నారు. సుమారు పదిహేడు వేల డి.ఎస్.సి. ఉద్యోగాలు వస్తున్నాయి.

కనుక చాలామంది గ్రూప్-2 మెయిన్స్ వదిలేసి డి.ఎస్సీల వైపు లిటరల్లీ టర్న్ అవుతున్నారు. అలానే కానిస్టేబుల్ కావడానికి వేచి చూస్తున్నవారు ఈవెంట్స్ కొరకు మెయిన్స్ కొరకు రెడీ అవుతున్నారు. కనుక గ్రూప్-2 మెయిన్స్ పోటీ భారం చాలా తగ్గుతుంది. కనుక ఎవరయితే మల్లయుద్ధంలో వీరుడిలా ప్రిపేరవుతారో, పోరాడతారో వారే విజేతలు.

**కనుక గ్రూప్-2 మెయిన్స్‌ను టైమ్ డిసైడ్ చేస్తుంది. మీరు ప్రిపరేషన్‌ని డిసైడ్ చేయండి. మీ సక్సెస్‌ని దేవుడు డిసైడ్ చేస్తారు.**



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## కరెంట్ అఫైర్స్ — ఏపీ మంత్రులు - శాఖల వివరాలు

- చంద్రబాబు నాయుడు - సాధారణ పరిపాలన, శాంతిభద్రతలు (ముఖ్యమంత్రి)
- పవన్ కల్యాణ్ - పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సైన్స్ అండ్ టెక్నాలజీ (డిప్యూటీ సీఎం)
- నారా లోకేశ్ - ఐటీ, మానవ వనరులు, రియల్ టైమ్ గవర్నెన్స్
- వంగలపూడి అనిత - హెూంశాఖ, విపత్తు నిర్వహణ
- అచ్చెన్నాయుడు - వ్యవసాయశాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ
- కొల్లు రవీంద్ర - మైనింగ్ మరియు ఎక్సైజ్ శాఖ
- నాదెండ్ల మనోహర్ - పౌరసరఫరాల శాఖ
- నారాయణ -మున్సిపల్ మంత్రిత్వ శాఖ
- సత్య కుమార్ యాదవ్ - వైద్య ఆరోగ్యశాఖ
- నిమ్మల రామనాయుడు - నీటి పారుదల శాఖ
- ఎన్ఎండీ ఫరూక్ - మైనార్టీ వెల్ఫేర్
- ఆనం రాంనారాయణరెడ్డి - దేవాదాయశాఖ
- పయ్యావుల కేశవ్ - ఆర్థికశాఖ
- అనగాని సత్యప్రసాద్ - రెవెన్యూ శాఖ
- కొలుసు పార్థసారథి - గృహనిర్మాణ, ఐ అండ్ పీఆర్
- డోలా బాలవీరాంజనేయస్వామి సాంఘిక సంక్షేమ శాఖ



- గొట్టిపాటి రవి కుమార్ - విద్యుత్ శాఖ
- కందుల దుర్గేశ్ - పర్యాటకం, సినిమాటోగ్రఫీ
- సంధ్యారాణి - మహిళా సంక్షేమం, గిరిజన సంక్షేమ
- బీసీ జనార్థన్ రెడ్డి - రోడ్లు భవనాల శాఖ
- టీజీ భరత్ - పరిశ్రమల శాఖ
- ఎస్ సవిత - బీసీ సంక్షేమ శాఖ
- వాసంశెట్టి సుభాష్ - కార్మిక శాఖ
- కొండపల్లి శ్రీనివాస్ - సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ
- రామ్ ప్రసాద్ రెడ్డి - రవాణా శాఖ, క్రీడా శాఖ.

**సివిల్స్ ప్రిలిమ్స్ కటాఫ్ 90..!**

జూన్ 16 దేశవ్యాప్తంగా నిర్వహించిన యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ 2024 పరీక్షలో ప్రశ్నలు గతంతో పోల్చితే తేలికగా ఉన్నాయి. ఈసారి సుదీర్ఘమైన ప్రశ్నలు తక్కువగా.. డైరెక్ట్ ఆన్సర్ చేసే ప్రశ్నలు ఎక్కువగానే అడిగారు. కటాఫ్ మార్కులు 85-90 మధ్య ఉండే అవకాశాలు ఉన్నాయి.

**తెలంగాణ ఎక్సైజ్‌శాఖలో 116 కానిస్టేబుళ్ల పోస్టులు**

తెలంగాణ ఎక్సైజ్‌శాఖలో కానిస్టేబుళ్ల పోస్టులకు సంబంధించి మొత్తం 116 సూపర్ న్యూమరరీ పోస్టులు

## విద్యా, ఉద్యోగ సమాచారం

మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం తెలంగాణ ఎక్సైజ్ అకాడమీలో శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లను ఈ పోస్టుల్లో నియమించే అవకాశం ఉంది.

**తెలంగాణ వైద్యశాఖలో 755 పోస్టుల భర్తీ**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో 531 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (సీఏఎస్), 193 ల్యాబ్ టెక్నీషియన్లు, 31 స్టాఫ్ నర్సు పోస్టులకు త్వరలో నోటిఫికేషన్ వెలువడనుంది.

**గురుకులాల్లో వార్డెన్ పోస్టులు.. రాత పరీక్షల షెడ్యూల్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల విద్యా సంస్థల్లో వివిధ పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్‌లో నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. అయితే ఈ ఉద్యోగాల భర్తీకి నిర్వహించవల్సిన రాత పరీక్ష లను జూన్ 24 నుంచి 29 వరకు నిర్వహించాలని టీజీపీఎస్సీ నిర్ణయించింది. ఈ పరీక్షలు కూడా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు.

సూర్య



# టి.ఎస్.గ్రూప్-1 ప్రిలిమినరీ 9-6-2024

# జనరల్ స్టడీస్

**1. కింది వ్యాఖ్యలను పరిగణించండి :**
ధృవీకరణ (ఎ):తేమతో కూడిన గాలి (పవ నము) కదులుతూ ఏదైనా స్థలాకృతి అవరోధాన్ని తాకి పైకి నెట్టబడినపుడు పర్వతీయ వర్షపాతం సంభవిస్తుంది.
కారణం (ఆర్):పర్వతీయ వర్షపాతం చాలా వరకు పవనాభిముఖం (విండ్‌వర్డ్) వైపు కురుస్తుంది. గాలి వెనక (లీవర్డ్) వైపు పర్వత ప్రాంతం పొడిగా ఉండే అవకాశం ఉంది.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
3. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**2. భారతదేశంలోని మాంగనీస్ ఖనిజానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలను పరిగణించుము.**
ఎ. భారతదేశంలో ఒడిషా అత్యధిక మాంగనీస్ నిల్వలు గల రాష్ట్రం
బి. మిశ్రమం రూపంలోని ఉక్కు తయారీలో ఇది ముఖ్యమైన ఇన్‌పుట్
సి. పైరోలుసైట్ అనేది మాంగనీస్ యొక్క ధాతువు
డి. గోండైట్ మరియు కోడురైట్ నిక్షేపాలు మాంగనీస్ ఖనిజంలో సమృద్ధిగా ఉన్నాయి.
పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి?
1. ఎ మరియు బి మాత్రమే 2. ఎ మాత్రమే
3. ఎ,బి,సి మరియు డి
4. ఎ,బి మరియు సి మాత్రమే

**3. ముంబై ట్రాన్స్‌హార్బర్ లింక్ (ఎమ్‌టిహెచ్‌ఎల్) కు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిగణించుము :**
ఎ. ఇది ముంబై నగరాన్ని నవీ ముంబైతో కలిపే రహదారి వంతెన.
బి. ఇది దక్షిణ ముంబైలోని పరేల్ వద్ద ప్రారంభమై మరియు థానే క్రీక్‌ను దాటి మరియు నావా షేవా సమీపంలోని చిర్లే గ్రామం వద్ద ముగుస్తుంది.
పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి?
1. బి మాత్రమే 2. ఎ మాత్రమే
3. ఎ మరియు బి రెండూ కావు
4. ఎ మరియు బి రెండూ

**4. కింది వ్యాఖ్యలను పరిగణించండి :**
ఎ. అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతం తెలంగాణ రాష్ట్రానికి తూర్పు చివరి భాగం / సరిహద్దు వరకు విస్తరించి ఉంది.
బి.ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతం తెలంగాణా రాష్ట్రానికి ఉత్తర చివరి భాగం/సరిహద్దు వరకు విస్తరించి ఉన్నది.
పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి?
1. బి మాత్రమే 2. ఎ మాత్రమే
3. ఎ మరియు బి రెండూ కావు
4. ఎ మరియు బి రెండూ

**5. 'ఆస్' 'అమన్' మరియు 'బోరో' అనేపదాలు ఒక సంవత్సరంలో పండే ఏ పంటకు సంబంధించినవి?**
1. పశ్చిమ బెంగాల్‌లో పండే మూడు వరి పంటలు
2. పంజాబ్‌లో పండే మూడు గోధుమ పంటలు
3. రాజస్థాన్‌లో పండే మూడు మొక్కజొన్న పంటలు
4. మహారాష్ట్రలో పండే మూడు పత్తి పంటలు

**6. కింది వ్యాఖ్యలను పరిగణించుము**
ఎ. కౌలాస్ నాలా మరియు బొగ్గులవాగు నీటి పారుదల ప్రాజెక్టులు గోదావరి నదీ బేసిన్‌లో ఉన్నాయి.
బి. కోటిపల్లివాగు మరియు ఆసిఫ్ నహర్ నీటి పారుదల ప్రాజెక్టులు కృష్ణా నదీ బేసిన్‌లో ఉన్నాయి.
పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి?
1. బి మాత్రమే 2. ఎ మాత్రమే
3. ఎ మరియు బి రెండూ కావు 4. ఎ , బి రెండూ

**7. 2011 భారత జనాభా లెక్కల ఆధారంగా కింది జిల్లాల స్త్రీ అక్షరాస్యతా (%) ప్రకారం ఆరోహణ క్రమంలో అమర్చుము :**
ఎ. నాగర్ కర్నూల్ బి. మెదక్
సి. జోగులాంబ గద్వాల్ డి. నారాయణపేట్
ఇ. వనపర్తి
సరైన క్రమాన్ని ఎంచుకొనుము :
1. డి,ఎ,సి,ఇ,బి 2. సి,డి,ఎ,బి,ఇ
3. సి,ఎ,డి,ఇ,బి 4. సి,డి,ఇ,బి,ఎ

**8. కొప్పెన్ యొక్క శీతోష్ణస్థితి వర్గీకరణ ప్రకారం, తెలంగాణా రాష్ట్రంలో అత్యధిక భూభాగం దీని కిందకి వస్తుంది :**
1. తేమతో కూడిన ఉప ఉష్ణ మండల శీతోష్ణస్థితి
2. ఉష్ణ మండల సావన్నా శీతోష్ణస్థితి
3. ఉష్ణ ఆర్ద్ర-శుష్క శీతోష్ణస్థితి
4. ఋతుపవన శీతోష్ణస్థితి

**9. కింది జాతీయ పార్కులు మరియు వాటి రాష్ట్రాలను జతపరుచుము**

| జాతీయ పార్కు | రాష్ట్రం |
|---|---|
| ఎ. తడోబా జాతీయ పార్కు | 1. కర్ణాటక |
| బి. మాధవ్ జాతీయ పార్కు | 2. ఉత్తరప్రదేశ్ |
| సి. దుద్వా జాతీయ పార్కు | 3. మహారాష్ట్ర |
| డి. బందిపూర్ జాతీయ పార్కు | 4. మధ్యప్రదేశ్ |

సరైన సమాధానం ఎంచుకొనుము :
1. ఎ-3, బి-4, సి-1, డి-2
2. ఎ-4, బి-3, సి-2, డి-1
3. ఎ-3, బి-4, సి-2, డి-1
4. ఎ-1, బి-4, సి-2, డి-3



**10. ఖండతీరపు అంచులకు (కాంటినెంటల్ షెల్ఫ్) సంబంధించి కింది వ్యాఖ్యలలో ఏవి సరైనవి?**
ఎ. ఖండతీరపు అంచులు సముద్రపు నీటిలో మునిగి ఉన్న ఖండతీరపు ఉపాంత (మార్జినల్) ప్రాంతాలు.
బి. ఖండతీరపు అంచులు దక్షిణ అమెరికా పశ్చిమ తీరం వెంబడి చాలా వెడల్పుగా మరియు విస్తృతంగా ఉంటాయి.
సి.న్యూఫౌండ్ ల్యాండ్ చుట్టూ విస్తృతమైన ఖండతీరపు అంచులు కనిపిస్తాయి.
డి. అనేక ఉపాంత సముద్రాలు ఉత్తర అట్లాంటిక్ యొక్క ఖండతీరపు అంచులలో ఉన్నాయి.
సరైన సమాధానం ఎంచుకొనుము :
1. ఎ,బి మరియు సి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే
3. ఎ,బి,సి మరియు డి
4. ఎ,సి మరియు డి మాత్రమే

**11. క్రింది వాటిలో ఏ ఫ్లూవియల్ (నదీకృత) భూస్వరూపాలు పునరుజ్జీవింపబడిన స్థలాకృతితో సంబంధం కలిగి ఉన్నాయి?**
ఎ. ఇన్ సైజ్డ్ మియాండర్
బి. ఎన్ ట్రెంచ్‌డ్ మియాండర్ సి. నిక్ పాయింట్
డి. నాచురల్ లెవీస్
సరైన సమాధానం ఎంచుకొనుము
1. బి,సి మరియు డి మాత్రమే
2. ఎ,బి,సి మరియు డి 3. ఎ,బి,సి మాత్రమే
4. ఎ, సి మరియు డి మాత్రమే

**12.కింది శీతోష్ణస్థితులలో దేనిని స్కీ రోఫిల్ పర్యావ రణ వ్యవస్థ లేదా బయోమ్ అని కూడా పిలుస్తారు?**
1. టుండ్రా శీతోష్ణస్థితి
2. మధ్యధరా శీతోష్ణస్థితి
3. ఋతుపవన శీతోష్ణస్థితి
4.భూమధ్యరేఖ శీతోష్ణస్థితి

**13.భారత రాజ్యాంగంలోని క్రింది పేర్కొన్న ప్రకరణలను వాటి వివరణలతో జతపర్చండి :**

| ప్రకరణ | వివరణ |
|---|---|
| ఎ. ప్రకరణ 14 | 1. అంటరానితనం నిర్మూలన |
| బి. ప్రకరణ 16 | 2. ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన అవకాశాలు |
| సి. ప్రకరణ 17 | 3.చట్టం దృష్టిలో అందరూ సమానం |
| డి. ప్రకరణ 18 | 4. బిరుదుల రద్దు |

సరైన సమాధానం ఎంచుకొనుము
1. ఎ-3, బి-2, సి-1, డి-4
2. ఎ-1, బి-2, సి-3, డి-4
3. ఎ-2, బి-1, సి-4, డి-3
4. ఎ-1, బి-3, సి-2, డి-4

**14. పార్లమెంటు అంటరానితనం (నేరాల) చట్టం, 1955ను ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం సుప్రీం కోర్టు ముందుకు వచ్చిన మొదటి కేసు క్రింది వాటిలో ఏది?**
1. కేరళ రాష్ట్రం వర్సెస్ గులాబ్ సింగ్
2. కర్ణాటక రాష్ట్రం వర్సెస్ అప్ప బాలు ఇంగలే
3. విమలేష్ తోమర్ వర్సెస్ హర్యానా రాష్ట్రం
4. తంతి తపాలా శాఖ (పి&టి) షెడ్యూల్డ్ కులాలు / తెగల ఉద్యోగులు, సంక్షేమ సంఘం వర్సెస్ భారతకేంద్ర ప్రభుత్వం.

**15. 'పాటించాల్సిన విధి ప్రక్రియ' పై రాజ్యాంగ సభలో జరిగిన చర్చలో డా. బి.ఆర్. అంబేద్కర్ ఇలా గమనించారు :**
ఎ. శాసన-న్యాయ శాఖల మధ్యగల సంబంధాలకు
బి. సమాఖ్య విధానంలో శాసనశాఖ చేసిన చట్టాలు చెల్ల నేరవని, చెల్లుబాటు కావని న్యాయశాఖ నిర్ణయించడం.
సి. సమాఖ్య ఏర్పాటు వెసులుబాటు ప్రమేయం ఉంటుంది.
సరైన సమాధానం ఎంచుకొనుము :
1. బి మరియు సి మాత్రమే నిజం
2. ఎ మరియు బి మాత్రమే నిజం
3. ఎ,బి మరియు సి నిజం
4. ఎ మరియు సి మాత్రమే నిజం

**16. రాజ్యాంగ సవరణ చట్టం (నాలుగవ సవరణ), 1955 ద్వారా విశిష్ట అధికార పరిధి అనే భావనను ప్రవేశపెట్టబడింది. ఈ భావన కలిగి ఉన్నది :**
ఎ. ప్రజా ప్రయోజనం దృష్ట్యా ఎవరినైనా నిర్బంధించే పోలీసు అధికారం వివరిస్తుంది.
బి. ప్రజా సంక్షేమం దృష్ట్యా పన్నులు విధించే అధికారం గూర్చి తెలియజేస్తుంది.
సి. ప్రజా ప్రయోజనం దృష్ట్యా ప్రయివేటు వ్యక్తుల ఆస్తులను తీసుకొనే చట్టబద్ధ అధికారం
డి. ప్రజా భారాన్ని పంచే చట్టబద్ధ అధికారం
సరైన సమాధానం ఎంచుకొనుము :
1. బి,సి మరియు డి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే
3. డి మాత్రమే 4. సి మాత్రమే

**17. రాజ్యాంగ ఆదేశిక నియమాలకు సంబంధించి క్రింది పేర్కొన్న ప్రకరణలలో సరైన జతలు ఏవి?**
ఎ. ప్రకరణ 39 ఎ : ఉచిత న్యాయ సహాయం
బి. ప్రకరణ 43 ఎ : పరిశ్రమల నిర్వహణలో కార్మికుల భాగస్వామ్యం
సి. ప్రకరణ 48ఎ : బాలల హక్కుల పరిరక్షణ
డి. ప్రకరణ 51 : అంతర్జాతీయ శాంతి భద్రతల పరిరక్షణ
సరైన సమాధానం ఎంచుకొనుము :
1. బి, సి మరియు డి మాత్రమే
2. ఎ,బి మరియు సి మాత్రమే
3. ఎ,బి మరియు డి మాత్రమే
4. ఎ,సి మరియు డి మాత్రమే

**18.క్రింది వాటిలో ఏది రాష్ట్ర ఎన్నికల సంఘం పాత్ర:**
1. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ
2. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణ
3. సమాజ ఆధారిత సంస్థల ఎన్నికల నిర్వహణ
4. రాష్ట్ర సహకార సంఘాల ఎన్నికల నిర్వహణ

**19.పార్లమెంటు సభ్యులు ఎన్నికకు సంబంధించి దిగువ అంశాలను పరిగణించండి.**
ఎ. లోక్‌సభ సభ్యులు ఓటుహక్కు గల వయోజనులచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడుతారు.
బి. రాజ్యసభ సభ్యులు రాష్ట్రాల ఎన్నుకోబడిన శాసనసభ సభ్యులచే దామాషా ప్రాతినిధ్య పద్ధతి ఆధారంగా పరోక్ష విధానంలో ఎన్నుకోబడతారు.
సి. ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన కొంతమంది వ్యక్తులను ప్రధానమంత్రి రాజ్యసభ సభ్యులుగా నియమిస్తారు.
డి. రాజ్యసభ సభ్యులను ప్రతి రాష్ట్రానికి దాని భౌగోళిక ప్రాంతం ఆధారంగా కేటాయించబడతారు.
పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి?
1. ఎ,బి మరియు డి మాత్రమే
2. ఎ,బి మరియు సి మాత్రమే
3. ఎ మరియు డి మాత్రమే
4. ఎ మరియు బి మాత్రమే

**20.ఈ క్రింది వాటిలో సమాఖ్య రాజ్యముఖ్య లక్షణం ఏది?**
1. న్యాయశాఖ ఆధిక్యత 2. ఎన్నికల సంఘం
3. అధికారాల విభజన 4. పార్లమెంటు ఆధిక్యత

**21.రాజ్యాంగంలోని 368వ ప్రకరణకు సంబంధించి ఈ క్రింది పేర్కొన్న వాటిని పరిశీలించండి :**
ఎ. ఇది రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంటుకు అధికారాన్ని ఇస్తుంది.
బి. 2/3 సభ్యుల ఆమోదంతో రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంటుకు అధికారం కల్పిస్తుంది.
సి. ప్రాథమిక హక్కులను సవరించడానికి పార్లమెంటుకు అధికారాన్ని కల్పించదు.
డి. రాజ్యాంగ మౌళిక నిర్మాణం తప్ప ఇతర ఏ అంశాలనైనా సవరించడానికి ఇది పార్లమెంటుకు అధికారాన్నిస్తుంది.
పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి?
1. ఎ,బి మరియు సి మాత్రమే నిజం
2. ఎ మరియు బి మాత్రమే నిజం
3. ఎ,బి,సి మరియు డి నిజం
4. ఎ,బి మరియు డి మాత్రమే నిజం.

**జవాబులు :**
1)1, 2)3, 3)2, 4)4, 5)1, 6)4, 7)2, 8)3, 9)3, 10)4, 11)2, 12)1, 13)1, 14)4, 15)1, 16)4, 17)3, 18)1, 19)4, 20)3, 21)4

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి....)

**డబ్ల్యుటిఓ-ఒప్పందాలు :**

ఉరుగ్వే రౌండ్ సమావేశంలో బహుళ వ్యాపార ఒప్పంద నియమాలను తీర్మానించారు. ఫలితంగా డబ్ల్యుటిఓ ఈ క్రింది ఒప్పందాలకు సంబంధించిన అంశాలను పరిశీలిస్తుంది.

1. వ్యవసాయ ఒప్పందం
2. జౌళి, వస్త్ర వ్యాపార ఒప్పందం
3. మార్కెట్ సదుపాయాలు
4. ట్రిమ్స్ ఒప్పందం
5. ట్రిప్స్ ఒప్పందం
6. సేవల వ్యాపార ఒప్పందం
7. తగాదాల పరిష్కార యంత్రాంగం

**వ్యాపార సంబంధిత మేథాసంపత్తి హక్కులు :**

**(ట్రేడ్ రిలేటెడ్ ఇంటలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ - ట్రిప్స్) :**

ఉరుగ్వే రౌండ్ సమావేశంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు ట్రిప్స్ పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ ఒప్పందంలో కాపిరైట్స్, దానికి సంబంధించిన హక్కులు, భౌగోళిక గుర్తులు, పారిశ్రామిక గుర్తులు, లే అవుట్‌లు, సంఘటిత సర్క్యూట్స్, బహిర్గత పరచని సమాచారం మొదలైన మేథోసంపత్తి హక్కులు రక్షించబడ్డాయి.

**వ్యాపార సంబంధిత పెట్టుబడులు :**

**(ట్రేడ్ రిలేటెడ్ ఇన్వెస్ట్‌మెంట్ మెజర్స్ - ట్రిమ్స్) :**

ట్రిమ్స్ ఒప్పందం ప్రకారం ఏ సభ్యదేశ ప్రభుత్వమైనా విదేశీ మూలధనంపై విచక్షణ చూపరాదు. అనగా సభ్యదేశం విదేశీ పెట్టుబడిదారులను స్వదేశీ పెట్టుబడిదారుల మాదిరిగా పరిగణించాలి. ట్రిమ్స్ ఒప్పందంలోని ముఖ్యాంశాలు కింది విధంగా ఉన్నాయి. అవి

1. విదేశీ పెట్టుబడిపై విధించిన ఆంక్షలను తొలగించడం.
2. ఒక సంస్థలో చేసే పెట్టుబడికి సంబంధించి స్వదేశీ పెట్టుబడిదారులకు ఎలాంటి హక్కులు ఉండునో విదేశీ పెట్టుబడిదారులకు కూడా వర్తింపజేయడం.
3. విదేశీ పెట్టుబడికి పరిమితులను తొలగించడం.
4. ముడిసరుకుల స్వేచ్ఛా ఎగుమతి, దిగుమతులను అనుమతించడం.
5. ఉత్పత్తిలో కొంత భాగం ఎగుమతి చేయాలనే నిబంధనలను తొలగించడం.

**డబ్ల్యు.టి.ఓ. నిర్మాణం :**

డబ్ల్యు.టి.ఓ. నిర్మాణంలో కింది అంశాలు ఉంటాయి. అవి

**1. మంత్రివర్గ సమావేశం :**

ఇందులో డబ్ల్యుటిఓలోని అన్ని సభ్యదేశాల ప్రతినిధులు ఉంటారు. మంత్రివర్గ సమావేశం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సమావేశమవుతుంది. దీనిలో వివిధ వాణిజ్య సంబంధిత సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.

**2. జనరల్ కౌన్సిల్ :**

ఇది డబ్ల్యుటిఓ యొక్క ప్రధాన పాలక సంస్థ. సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించడం, సమన్వయం చేయడం దీని బాధ్యత. జనరల్ కౌన్సిల్ అన్ని సభ్య దేశాల ప్రతినిధులతో కూడి ఉండి, మంత్రివర్గ సమావేశం మార్గదర్శకత్వంలో పనిచేస్తుంది. దీనిలో క్రింది అంశాలుంటాయి. ఎ. గూడ్స్ కౌన్సిల్ (బి) సర్వీస్ కౌన్సిల్ (సి) ఇన్వెస్ట్‌మెంట్ కౌన్సిల్ (డి) ట్రిప్స్ కౌన్సిల్.

**3. వివాద పరిష్కార సంస్థ :**

అంతర్జాతీయ వర్తకానికి సంబంధించిన వాణిజ్య వివాదాలను పరిష్కరించడానికి వివాద పరిష్కార సంస్థ బాధ్యత వహిస్తుంది. ఇది అన్ని సభ్య దేశాలను కలిగి ఉండి, వివాద పరిష్కార అవగాహనలో వివరించిన వివాద పరిష్కార విధానాల ఆధారంగా పనిచేస్తుంది.

**4. ట్రేడ్ పాలసీ రివ్యూ బాడీ (టిపిఆర్‌బి) :**

ఇది వాణిజ్య విధానాలు మరియు అభ్యాసాల యొక్క కాలానుగుణ సమీక్షలను నిర్వహిస్తుంది. పారదర్శకతను ప్రోత్సహించడంలో, డబ్ల్యుటిఓ ఒప్పందాల అమలును పర్యవేక్షించడంలో మరియు సభ్యుల వాణిజ్య విధానాలపై అవగాహన పెంపొందించడంలో టిపిఆర్‌బి కీలకపాత్ర పోషిస్తుంది.

**5. సెక్రటేరియట్ :**

డబ్ల్యు.టి.ఓ. యొక్క రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించే బాధ్యత కలిగిన డైరెక్టర్‌జనరల్ దీనికి నాయకత్వం వహిస్తారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాంకేతిక సహాయాన్ని అందించడం. వాణిజ్య సంబంధిత సమస్యపై విశ్లేషణ చేయడం, వాణిజ్య ఒప్పందాల చర్చలు సఫలం కావడంలో సహాయం చేయడం దీని బాధ్యత.

**డబ్ల్యు.టి.ఓ. మంత్రివర్గ సమావేశాలు :**

ప్రపంచ వాణిజ్య సంస్థలో మంత్రివర్గానికి అధిక ప్రాధాన్యత ఉంటుంది. కనీసం ప్రతి రెండు సంవత్సరాలకొకసారి మంత్రివర్గం సమావేశమై ముఖ్య నిర్ణయాలు తీసుకుంటుంది. 1995లో డబ్ల్యు.టి.ఓ. ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు జరిగిన సమావేశాల అంశాలు క్రింది విధంగా ఉన్నాయి.

**1. డిసెంబరు 9-13, 1996 - సింగపూర్ :** శ్రామికుల ప్రమాణాలు, పెట్టుబడులు, జౌళి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సేవలు




### General Agreement on Tariffs and Trade (GATT)

**2. మే 18-20, 1998 - జెనీవా :** ఉరుగ్వే రౌండ్ అంశాలు.

**3. నవంబర్ 30-డిసెంబర్ 3-1999 - సియాటెల్ (యుఎస్ఏ) :** పర్యావరణ పరిరక్షణ, మానవ హక్కులు.

**4. నవంబర్ 9-13, 2001 - దోహా (ఖతర్) :** పెట్టుబడి, పోటీ విధానంపై బహుపాక్షిక పాలన, ప్రభుత్వ సేకరణ పర్యావరణ అంశాలు.

**5. సెప్టెంబర్ 10-14, 2003 - కాన్‌కున్ (మెక్సికో) :** దోహా సమావేశంలో తీసుకున్న అంశాల పురోగతిపై సమీక్ష

**6. డిసెంబర్ 13-18, 2005 - హాంగ్‌కాంగ్:** వ్యవసాయ ఎగుమతి సబ్సిడీలు.

**7. నవంబర్ 3-డిసెంబర్ 2, 2009, జెనీవా:** దోహా అంశాల పరిశీలన.

**8. డిసెంబర్ 15-17, 2011, జెనీవా :** మేథో సంపత్తి హక్కులపై చర్చ.

**9. డిసెంబర్ 15-18, 2013, బాలీ (ఇండోనేషియా) :** సుంకాల కోటా, వ్యాపార సౌకర్యాలు.

**10. డిసెంబరు 15-18, 2015 - నైరోబీ (కెన్యా) :** సరళీకరణ సేవలు, సేవలరంగం, వాతావరణ మార్పులు మొదలైన వాటిపై సమీక్ష

**11. డిసెంబరు 10-13, 2017 - బ్యూనస్ ఎయిర్స్ (అర్జెంటీనా) :** ఎలక్ట్రానిక్ కామర్స్, పెట్టుబడులు, ఎమ్ఎస్ ఎమ్ఇల కార్యక్రమాలు

**12. జూన్ 12-17, 2022-జెనీవా :** డబ్ల్యుటిఓ యొక్క భవిష్యత్తు కార్యాచరణపై సమీక్ష

**13. ఫిబ్రవరి 26-మార్చి 2, 2024 - యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ :** బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థ పనితీరును సమీక్షించడం మరియు డబ్ల్యుటిఓ యొక్క భవిష్యత్తు కార్యాచరణపై సమీక్ష.

**అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఇంటర్నేషనల్ మోనిటరీ ఫండ్-ఐఎమ్ఎఫ్) :** జులై 1944లో యునైటెడ్ స్టేట్స్‌లో (బ్రెట్టన్ వుడ్స్, న్యూహాంషైర్)లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో మూడు అంతర్జాతీయ సంస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించటము జరిగింది. అవి 1. ఐఎమ్ఎఫ్, ఐబిఆర్‌డి మరియు ఐటిఓ. కానీ ఐటిఓ స్థాపన జరగలేదు.

బ్రెట్టన్ ఉడ్స్‌లో జరిగిన సమావేశంలో మరింత స్థిరమైన, సంపన్నమైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సృష్టించే లక్ష్యంతో ఐఎమ్ఎఫ్, ఐబిఆర్‌డిలను ఏర్పాటు చేసారు. ఈ రెండు సంస్థలను బ్రెట్టన్ ఉడ్స్ కవలలు అంటారు.

ఐఎమ్ఎఫ్‌ను ఈ క్రింది లక్ష్యాల సాధన కోసం ఏర్పాటు చేసారు. అవి

1) ప్రపంచంలో ద్రవ్య సహకారాన్ని ప్రోత్సహించడం.
2) అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించి, వేగవంతమైన సమ్మిళిత ఆర్థిక వృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం.
3) ప్రపంచవ్యాప్తంగా పేదరిక నిర్మూలన, అధిక ఉపాధిని కల్పించడం.
4) సభ్యదేశాలు బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్ సమస్యలను అధిగమించడానికి చేయూతనివ్వడం.
5) అంతర్జాతీయ సంక్షోభాలను అడ్డుకోవడం.

- ✡ ఐఎమ్ఎఫ్ అధికారికంగా 27 డిసెంబర్ 1945న ఉనికిలోకి వచ్చింది. మొదటి 29 దేశాలు దాని ఆర్టికల్స్ ఆఫ్ అగ్రిమెంట్‌ను ఆమోదించాయి. సభ్యదేశాల సంఖ్య 1946 నాటికి 39కి పెరిగింది. 1 మార్చి 1947 నుండి ఐఎమ్ఎఫ్, దాని ఆర్థిక కార్యకలాపాలను ప్రారంభించింది.
- ✡ 1947, మే 8న ఐఎమ్ఎఫ్ నుండి ఋణం తీసుకున్న మొదటి దేశంగా ఫ్రాన్స్ అవతరించింది.
- ✡ ఐఎమ్ఎఫ్ మరియు ఐబిఆర్‌డిల కేంద్ర కార్యాలయం వాషింగ్‌టన్ డిసి (అమెరికా)లో ఉంది.
- ✡ ఐఎమ్ఎఫ్ ప్రారంభ సభ్యదేశాలు 29 కాగా ప్రస్తుతం 190 దేశాలకు సభ్యత్వం ఉంది. 2012లో రిపబ్లిక్ ఆఫ్ సౌత్ సూడాన్ 188వ దేశంగా, 189వ దేశంగా నౌరు, 2016లో 190వ దేశంగా అండోరా 2020లో సభ్యత్వాన్ని పొందాయి.
- ✡ ఐఎమ్ఎఫ్ నుండి మొదటి ఋణం పొందిన దేశం ఫ్రాన్స్ కాగా, అత్యధికంగా ఋణాలు పొందిన దేశాలు గ్రీస్, పోర్చుగల్, ఐర్లాండ్ మరియు హంగేరి.
- ✡ ఐఎమ్ఎఫ్ సభ్యత్వం పొందడానికి ప్రతిదేశం బంగారం రూపంలో గాని, ఆ దేశపు కరెన్సీ రూపంలో గాని కొంత మొత్తాన్ని ప్రవేశ రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. దీనినే ఇన్వెస్ట్‌మెంట్ కోటా అంటారు. 1976 నుండి సభ్యత్వం పొందే దేశాలకు బంగారం రూపంలో కొంత భాగాన్ని ప్రవేశ రుసుముగా చెల్లించడం తప్పనిసరి కాదు. రుసుము మొత్తాన్ని ఆ దేశ కరెన్సీ రూపంలో చెల్లించవచ్చు.
- ✡ అంతర్జాతీయ ద్రవ్య కొరత కారణంగా స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (యస్‌డిఆర్) స్కీమ్‌ను ఐఎమ్ఎఫ్ 1969లో జారీ చేసింది. యస్‌డిఆర్ నే పత్ర బంగారం లేదా పేపర్ గోల్డ్ అని అంటారు.
- ✡ ఐఎమ్ఎఫ్ మొదటి మేనేజింగ్ డైరెక్టర్‌గా బెల్జియంకు చెందిన కామిల్లె గట్ 6 మే 1946 నుండి 5 మే 1951 వరకు ఉన్నారు. ప్రస్తుతం మేనేజింగ్ డైరెక్టర్ బల్గేరియన్ ఆర్థికవేత్త శ్రీమతి క్రిస్టాలినా జార్జివా అక్టోబరు 1, 2019 నుండి ఈ పదవిలో ఉన్నారు.

**ప్రపంచ బ్యాంకు :**

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత యూరప్ మరియు జపాన్‌లను పునర్నిర్మించడంలో సహాయపడడానికి ప్రపంచ బ్యాంకు 1944లో స్థాపించబడినది. దీని అధికారిక పేరు ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ & డెవలప్‌మెంట్. 1946 నుండి ఇది పనిచేస్తోంది. 1946లో మొదటిసారిగా కార్యకలాపాలు ప్రారంభించినపుడు ఐబిఆర్‌డిలో 38 సభ్యులుంటే ప్రస్తుతం 189 దేశాలు సభ్యత్వాన్ని పొందాయి. 189వ దేశం రిపబ్లిక్ ఆఫ్ నౌరు. ఇది పసిఫిక్ మహాసముద్రంలోని ఒక చిన్న దక్షిణ పసిఫిక్ ద్వీప దేశం.

ఐఎమ్ఎఫ్‌లోని సభ్యదేశాలన్నీ వరల్డ్ బ్యాంక్‌లో సభ్య దేశాలుగా ఉంటాయి. ఒకవేళ ఐఎమ్ఎఫ్‌లో సభ్యత్వం రద్దయితే వరల్డ్ బ్యాంక్‌లో కూడా సభ్యత్వం రద్దవుతుంది. అయితే 75 శాతం సభ్యుల మద్ధతుతో ఐఎమ్ఎఫ్‌లో సభ్యత్వం రద్దయినప్పటికీ ప్రపంచబ్యాంకులో కొనసాగవచ్చు. ప్రపంచబ్యాంకు ప్రస్తుత సిఇఓ అజయ్ బంగా. ఇతను జూన్ 2, 2023 నుండి వరల్డ్ బ్యాంక్ గ్రూప్ ప్రెసిడెంట్‌గా ఐదేళ్ళ పదవీ కాలాన్ని ప్రారంభించారు.

**ప్రాక్టీస్ బిట్స్ :**

**1. గాట్ మొదటి డైరెక్టర్ జనరల్ ఈ క్రింది వానిలో**

ఎ. ఐరిక్ వింధామ్ వైట్ బి. మిచెల్ కామ్డెసన్
సి. రోడ్రిగో రాటో డి. ఇవర్ రూత్

జవాబు : ఎ

వివరణః గాట్ మొదటి డైరెక్టర్ జనరల్ ఎరిక్ వింధామ్ వైట్,మార్చి23, 1965న నియమితులయ్యారు. డబ్ల్యుటిఓ ఏర్పడే వరకు మొత్తం 4గురు డైరెక్టర్ జనరల్‌లు ఉన్నారు. గాట్ యొక్క చివరి డైరెక్టర్ జనరల్ పీటర్ సదర్లాండ్ మరియు డబ్ల్యుటిఓ యొక్క మొదటి డైరెక్టర్ జనరల్.

**2. డబ్ల్యుటిఓ ప్రస్తుత డైరెక్టర్ జనరల్ ఈ క్రింది వానిలో**

ఎ. రోడ్రిగో రాటో బి. కామిల్లె గట్
సి. గోజి ఒకొంజో-ఇవియాల
డి. డొమినిక్ స్ట్రాస్-కాన్

జవాబుః సి

వివరణ : డబ్ల్యుటిఓ యొక్క డైరెక్టర్ జనరల్ గోజి ఒకొంజో-ఇవియాల. ఈమె మార్చి 1 2021 న పదవీ బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన మొదటి ఆఫ్రికన్ మహిళ. ఈమె 30 సంవత్సరాల అనుభవం కలిగిన ఆర్థికవేత్త మరియు అంతర్జాతీయ అభివృద్ధి నిపుణురాలు.

**3. ఈ క్రింది వాటిలో డబ్ల్యుటిఓ అధికారిక భాష ఏది?**

ఎ. ఇంగ్లీష్
బి. ఫ్రెంచ్
సి. స్పానిష్
డి. పైవన్నీ

జవాబు : డి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC

### గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

**1. నైరుతి రుతుపవనాల వలన భారతదేశంలో వర్షపాతం పొందని ప్రాంతాలు**

1. రాయలసీమ 2. తమిళనాడు
3. వాయువ్య రాజస్థాన్ 4. లడక్ ప్రాంతం

a)1,2 మరియు b) 2,3 మరియు 4
c) 1,3 మరియు 4 d) పైవన్నియు

**2. ప్రతిపాదన (A) : చోటా నాగపూర్ పీఠభూమిని "ఖనిజాల కాణాచి"అని పిలుస్తారు**
**కారణం (R) : దేశంలో అత్యధికంగా ఖనిజాలు ఈ ప్రాంతంలో లభిస్తున్నాయి**

(a) A మరియు (R) సరైనవే మరియు (A,R) కు సరైన వివరణ
(b) A మరియు (R) సరైనవే మరియు (A,R) కు సరైన వివరణ కాదు
(b) (A) నిజం కానీ (R) తప్పు
(d) (A) తప్పు కానీ (R) నిజం

**3. భారతదేశంలో అత్యంత ఎత్తు మీద ఉన్న రైల్వే స్టేషన్ ఏది**

(a) ఊటీ – నీలగిరి మౌంటెన్ రైల్వే
(b) సిమ్లా – సిమ్లా మౌంటెన్ రైల్వే
(c) ఘూమ్ – డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే
(d) కూనూర్ – కాంగావ్యాలి మౌంటెన్ రైల్వే

**4. క్రింది వాటిని ఉత్తరంనుండి దక్షిణంగా అమర్చండి ?**

(a) కోరమాండల్ తీరం, ఉత్కల్ తీరం, సర్కార్ తీరం, వంగ తీరం
(b) ఉత్కల్ తీరం, వంగ తీరం, సర్కార్ తీరం, కోరమాండల్ తీరం
(c) వంగతీరం, ఉత్కల్ తీరం, సర్కార్ తీరం, కోరమాండల్ తీరం
(d) సర్కార్ తీరం, కోరమాండల్ తీరం, వంగతీరం,ఉత్కల్ తీరం

**5. క్రింది నదుల పొడవును బట్టి అవరోహణ క్రమంలో ఏది సరైన క్రమము**

(a) గోదావరి, మహానది, నర్మదా, తపతి
(b) గోదావరి, కృష్ణ, నర్మదా, మహానది
(c) నర్మదా, గోదావరి, తపతి, కృష్ణ
(d) కృష్ణ, గోదావరి, మహానది, తపతి

**6. భారతదేశంలో పులులు లేనటువంటి టైగర్ రిజర్వ్ ఏది?**

1. పలమావు – జార్కండ్
2. బుక్సా – పశ్చిమబెంగాల్
3. డంఫా – మిజోరాం

(a) 1 మాత్రమే (c) 2 మాత్రమే
(b) 3 మాత్రమే (d) 1,2 మరియు 3

**7. క్రింది వాటిని జతపరచండి**

| పూర్వనామం | ప్రస్తుత నామం |
|---|---|
| 1. ఎలగందుల ఖిల్లా | a. నిజామాబాద్ |
| 2. ఇందూరు | b. ఖమ్మం |
| 3. పాలమూరు | c. కరీంనగర్ |
| 4. స్తంభాద్రి | d. మహబూబ్ నగర్ |

(a) 1-a,2-b,3-c,4-d (b) 1-c,2-a,3-d,4-b
(c) 1-d,2-c,3-b,4-a (d) 1-c,2-b,3-d,4-a

**8. క్రింది వానిలో కడెం నది పైన ఉన్న జలపాతాలు ఏవి**

(a) కుంతల జలపాతం, పొచ్చెర జలపాతం, గాయత్రీ జలపాతం
(b) కుంతల జలపాతం, పొచ్చెర జలపాతం, బోగత జలపాతం
(c) కుంతల జలపాతం, గాయత్రీ జలపాతం, ముత్యంధర జలపాతం
(d) కుంతల జలపాతం, మిట్టి జలపాతం, మల్లెల తీర్థం జలపాతం

**9. క్రింది వానిలో సరికాని జత ఏది?**

(a) టేకు – గోదావరి నది పరివాహక ప్రాంతం
(b) కలప గుజ్జు – సుగంధ పరిమళాలు
(c) వెదురు – కోయ జాతుల నివాసాలు
(d) సీతాఫలాలు – మహబూబ్ నగర్

**10. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి**

1. పిల్లలమర్రి అనేది ఒక పెద్ద మర్రిచెట్టు
2. ఈ మర్రి వృక్షం పరిమాణంలో భారతదేశంలోనే మూడవది
3. ఇక్కడే జింకల పార్కు ఉన్నది
4. ఇది మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నది

(a) 1 మరియు 4 (b) 1 మరియు 3
(c) 1,3 మరియు 4 (d)1,2,3 మరియు 4

**11. తెలంగాణ రాష్ట్రంలో లభించు ముఖ్యమైన పట్టు ఏది**

1. టస్సర్ పట్టు 2.మల్బరీ పట్టు
3. ఈరి పట్టు 4. ముంగపట్టు

(a) a,b (b) b,c
(c) a,b,c (d) a,b,c,d

**12. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకి సంబంధించిన కాలువ ఏది?**

1. సోమనాద్రి కాలువ 2. కాకతీయ కాలువ
3. లక్ష్మీ కాలువ 4. సరస్వతీ కాలువ

(a) 1,2 (b) 2,3
(c) 1,2,3 (d) 1,2,3,4

**13. క్రింది వాటిని జతపరచుము**

1. ఐసోపెల్త్ a. పీడనం, ఉష్ణోగ్రత గల సమాన ప్రాంతాలను కలుపుతూ గీసే రేఖలు
2.ఐసో బార్స్ b. సమపీడన ప్రాంతాలను కలుపుతూ గీయబడిన ఊహా రేఖ
3. ఐసోబాత్ c. సమాన సముద్ర లోతులను




కలుపుతూ గీయబడిన ఊహా రేఖ
4. ఐసో బ్రాంట్స్ d. సమాన కాలాల్లో సంభవించే పిడుగులతో కూడిన తుఫానులను కలిపే ప్రదేశాలను కలుపుతూ గీసిన ఊహారేఖలు

(a) 1-d,2-c,3-b,4-a (b) 1-c,2-b,3-a,4-d
(c) 1-a,2-b,3-c,4-d (d) 1-d,2-b,3-c,4-a

**14. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (A): నీరు ఆవిరిగా మారడానికి కొంత శక్తి అవసరం ఆర్ధత నీటి ఆవిరిలో సప్తోష్ణంగా నిక్షిప్తమవుతుంది
కారణం(R): ఈ సప్తోష్ణం వాతావరణంలో అలజడులు తుఫానులు ఏర్పడడానికి కారణమవుతుంది

(a) A మరియు (R) సరైనవే మరియు (A,R) కు సరైన వివరణ
(b) A మరియు (R) సరైనవే మరియు (A,R) కు సరైన వివరణ కాదు
(b) (A) నిజం కానీ (R) తప్పు
(d) (A) తప్పు కానీ (R) నిజమైనది

**15. క్రింది వాటిని జతపరచుము**

1. కాంతి సంవత్సరం a. 250 మిలియన్ సంవత్సరాలు
2. కాస్మిక్ సంవత్సరం b. 149.5 మిలియన్ కిలోమీటర్లు
3. పార్సెక్ c. $9.3 \times 10^{12}$ కిలోమీటర్లు
4. అష్ట్రనామికల్ యూనిట్ d. 3.26 కాంతి సంవత్సరాలు

(a) 1-a,2-b,3-c,4-d (b) 1-d,2-c,3-b,4-a
(c) 1-c,2-d,3-b,4-a (d) 1-c,2-a,3-d,4-b

**16. క్రింది వాటిని జతపరచుము**

1. భూకంపాల అధ్యయనం a. రిక్టర్ స్కేల్
2. భూకంపాల నమోదు చేసేది b. సిస్మోగ్రామ్
3. భూకంపలేఖని c. సిస్మోగ్రాఫ్
4. భూకంప తీవ్రతను కోలిచే d. సిస్మాలజీ

(a) 1-a,2-b,3-c,4-d (b) 1-d,2-c,3-b,4-a
(c) 1-c,2-d,3-b,4-a (d) 1-b,2-d,3-a,4-c

**17. సునామి అనగా అర్ధ ?**

(a) ఓడరేవు, అలలు. (b) సముద్రం, తరంగాలు.
(c) సముద్ర అంచు, ప్రవహాలు (d) ఏది కాదు

**18. 1997 ఢిల్లీలోని ఉపహార్ గ్రాండ్ సినిమా థియేటర్ లో అగ్నిప్రమాదం జరుగుచున్నప్పుడు ఏ చిత్రం ప్రదర్శింపబడుతుంది ?**

(a) దబాంగ్ (b)క్రిష్
(c) బార్డర్ (d)పైవేవీ కాదు

**19. విపత్తు నిర్వహణకు సంబందించిన అన్ని విషయాలతో సమన్వయానికి జాతీయ స్థాయిలోని మంత్రిత్వ శాఖ నోడల్ శాఖగా ఉంటుంది.**

a) గృహ మంత్రిత్వ శాఖ b) శాస్త్ర సాంకేతిక శాఖ
c) రక్షణ శాఖ d) ఆర్థిక శాఖ

**జవాబులు**

1. ఆన్సర్ - d
**వివరణ** - నైరుతి రుతుపవనాల వలన భారతదేశంలో తమిళనాడు రాయలసీమ వాయువ్య రాజస్థాన్ లడక్ ప్రాంతాలలో వర్షం కురువదు
ఈశాన్య రుతుపవనాల వలన తమిళనాడులో అత్యధికంగా రాయలసీమ రాజస్థాన్ లో అత్యల్పంగా ఉంటుంది

2. ఆన్సర్ - a
భారతదేశంలో ఖనిజాలు ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్న ప్రాంతం చోటా నాగపూర్ పీఠభూమి ఈ పీఠభూమిని ఖనిజాల కాణాచి ఖనజాల గిన్నె
కనిజాల నెలవంక మరియు భారతదేశానికి హృదయం లాంటిది అని పిలుస్తున్నారు

3. ఆన్సర్ - c
భారతదేశంలో అత్యంత ఎత్తు మీద ఉన్న రైల్వే స్టేషన్ గ్రామ్ రైల్వే స్టేషన్ 2258 మీటర్ల ఎత్తు ఇది డార్జిలింగ్ హిమాలయన్ రైల్వేలో ఉన్నది.రెండో వ్యక్తి అయినది సిమ్లా మౌంటెన్ రైల్వే 2200 మీటర్లు

4. ఆన్సర్ - c
ఉత్తరం నుండి దక్షిణానికి వరుసగా
వంగతీరం – పశ్చిమబెంగాల్
ఉత్కల్ తీరం – ఒడిస్సా
సర్కార్ తీరం – ఆంధ్ర ప్రదేశ్
కోరమాండల్ తీరం – తమిళనాడు

5. ఆన్సర్ - b
నదుల పొడవు అవరోహణ క్రమంలో గోదావరి 1465 కిలోమీటర్లు కృష్ణ 1400 కిలోమీటర్లు, నర్మదా 1312 km మహానది 900 మీటర్లు

6. ఆన్సర్ - d
**వివరణ** భారత దేశంలో పులులు లేనటువంటి టైగర్ జోన్లు మూడు ఉన్నాయి. అవి పలమావు టైగర్ జోన్ – ఝూర్కండ్, బుక్సా టైగర్ జోన్ – పశ్చిమబెంగాల్ జోన్, డంపా టైగర్ జోన్ – మిజోరాం

7. ఆన్సర్ -b
**జిల్లాల కొత్త పేర్లు మరియు పాత పేర్లు**
ఎలగందుల ఖిల్లా – కరీంనగర్
ఇందూరు – నిజామాబాద్
పాలమూరు – మహబూబ్ నగర్
స్తంభాద్రి – ఖమ్మం

8. ఆన్సర్ -a
కడెం నది పైన ఉన్న జలపాతాలు–కుంతల జలపాతం, పొచ్చెర జలపాతం, గాయత్రీ జలపాతం
భోగత జలపాతం – వాజేడు నది పైన
ముత్యందర జలపాతం – భూపాలపల్లి జిల్లాలో
మిట్టి జలపాతం – ఆసిఫాబాద్
మల్లెల తీర్థం – నాగర్ కర్నూల్ లో ఉన్నాయి

9. ఆన్సర్ -b
కలప గుజ్జుతో పేపరు తయారు చేస్తారు సుగంధ పరిమళాలకు ఉపయోగించేది శ్రీ గంధం చెట్లు

10. ఆన్సర్ -d
పిల్లలమర్రిచెట్టు భారతదేశంలో 3వ అతిపెద్దది ఇక్కడ జింకల పార్కు ఉన్నది, ఇది మెహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నది

11. ఆన్సర్ -c
తెలంగాణ రాష్ట్రాలలో టస్సర్ పట్టు, మల్బరీ పట్టు, ఈరి పట్టు లభిస్తుంది,ముంగా పట్టు అస్సాం లో లభ్యమవుతుంది

12. ఆన్సర్ - d
శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కి మూడు కాలువలు ఉన్నాయి 1. సరస్వతి కాలువ, 2. లక్ష్మీ కాలువ, 3. కాకతీయ కాలువ

13. ఆన్సర్ - c
ఐసోబెల్త్ – పీడనం తెలియచేసే రేఖలు
ఐసోబార్స్ సమ పీడన ప్రాంతాలను కలుపుతూ గీయబడిన రేఖలు
ఐసోబాత్ – సమాన సముద్ర లోతులను కలుపుతూ గీయబడిన రేఖలు
ఐసోబార్స్ బ్రాంట్స్ – పిడుగులతో కూడిన తుఫానులను కలిపే ప్రదేశాలను కలుపుతూ గీసే రేఖలు

14. ఆన్సర్ - a
వాతావరణం లో నీరు ఆవిరిగా మారడానికి ఆర్ధత నీటి ఆవిరిలో గుప్తోష్ణంగా ఉంటుంది వాతావరణం లో అలజడులు తుఫానులు ఏర్పడడానికి కారణం

15. ఆన్సర్ - d
కాంతి సంవత్సరం $9.3 \times 10^{12}$ కిలోమీటర్స్
కాస్మిక్ సంవత్సరం 250 మిలియన్ సంవత్సరాలు
1 ఫారెసెక్ = 3.26 కాంతి సంవత్సరాలు
ఆష్ట్రనామిక్ యూనిట్ = 149.5 మి. కిలోమీటర్స్

16. సమాధానం: 2
వివరణ: భూకంపాలను అధ్యయనం చేయు శాస్త్రం సిస్మాలజీ, భూకంపాల నమోదు చేసే పరికరం భూకంపలేఖిని లేదా సిస్మోగ్రాఫ్, భూకంపాలు లేఖిని పై ఏర్పడే ఒక గ్రాఫ్ ని సిస్మోగ్రామ్
భూకంప తీవ్రతను కొలిచే పరికరం రిక్టర్ స్కేల్

17. ఆన్సర్ : a
సునామి జపనీస్ పదం, సు అనగా ఓడ రేవు లేదా రేవు. నామి అనగా అలలు అని అర్థం

18. ఆన్సర్ :c
వివరణ: 1997 సం. లో డిల్లీ లోని ఉపహార్ గ్రౌండ్ సినిమా థియటర్ బార్డర్ సినిమా ప్రదర్శిస్తున్నారు షార్ట్ సర్క్యూట్ ద్వార అగ్ని ప్రమాదం సంభవించి 25 మంది మరణించారు. (ప్రేక్షకులు).

19. ఆన్సర్ a
J. D పంత్ కమిటీ నివేదికతో 2002 సంవత్సరంలో కేంద్ర వ్యవసాయ శాఖ నుండి కేంద్ర హెూమ్ మంత్రిత్వ శాఖకు విపత్తు నిర్వహణను మార్చారు.

పాదం సుధాకర్
ఫ్యాకల్టీ,
హైదరాబాద్.



పోటీ పరీక్షల ప్రత్యేకం

# ఇ-గవర్నెన్స్

**ఇ-గవర్నెన్స్ (ఎలక్ట్రానిక్ పాలన)**

**పరిచయం :** ఇ-గవర్నెన్స్‌లోని ఇ- అంటే ఎలక్ట్రానిక్. ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ అంటే ప్రభుత్వ కార్యకలాపాల్లో ఇన్‌ఫర్మేషన్ & కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐటిసి) ప్రారంభించడం. ప్రభుత్వ కార్యకలాపాల్లో (వైడ్ ఏరియా నెట్‌వర్క్ ఇంటర్‌నెట్, మొబైల్ కంప్యూటరింగ్) ఉపయోగించడం ద్వారా ప్రజలు వ్యాపారాలు , ప్రభుత్వ భాగాలలో సంబంధాలు మెరుగుపరచడమే ఇ-గవర్నెన్స్ అని ప్రపంచ బ్యాంకు తెలిపింది.

- భారత మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె.అబ్దుల్ కలాం ప్రకారం భారతదేశ పాలనలో ఎలక్ట్రానిక్ పాలన అంటే... ఒక పారదర్శక, సత్వర ఎలక్ట్రానిక్ పాలన అవధులు లేని భద్రమైన సమాచార ప్రవా హాన్ని శాఖాంతర అడ్డంకులను అధిగమించి న్యాయ మైన పక్షపాతం లేని సేవలను అందిస్తుంది.
- ఇ-గవర్నెన్స్ అంటే ప్రాథమికంగా స్మార్ట్ గవర్నెన్స్ దిశగా పయనించడం అని అర్థం. అంటే పాలనలో సరళత, నైతికత్వం, జవాబుదారీతనం, బాధ్యత మరియు పారదర్శకత కలిగి ఉండడం.

**సరళత:** నియమనిబంధనలు మరింత సరళతరం చేయడం. ప్రభుత్వ కార్యకలాపాల్లో ఐటిసి సహాయంతో సరళీకృత నియమ నిబంధనల ద్వారా ప్రభుత్వాన్ని వినియోగదారులకు మిత్రులుగా చేయడం.

**నైతికత :** నైతిక విలువలతో కూడిన సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేయడం

**జవాబుదారీతనం:** ప్రభుత్వ చర్యలను పెంచడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని వేగవంతం చేసి అభివృద్ధి పరచడం.

**ప్రతిస్పందకత:** సేవల పంపిణీని వేగవంతం చేయుటకు వీలుగా విధివిధానాలను ఒక క్రమపద్ధతిలో మరింత ప్రతి స్పందనాత్మకంగా తయారుచేయడం.

**రవాణా:** ప్రభుత్వ కార్యకలాపాలను వివిధరకాలుగా ప్రజల వద్దకు చేరవేయడం. దీనిద్వారా మరింత అభివృద్ధి దశగా విధానాలను రూపొందించడం.

**ఎలక్ట్రానిక్ పాలనా నమూనాలు :**

- ఇ-గవర్నెన్స్‌లో మొత్తం నాలుగు నమూనాలు ఉన్నాయి. 2వ పాలనా సంస్కరణల కమిషన్ ఇ-గవర్నెన్స్‌కి సంబంధించి ప్రమోటింగ్ ఇ-గవర్నెన్స్, ది స్మార్ట్ వే ఫార్వర్డ్ 2008 శీర్షిక ప్రకారం పై నాలుగు అంశాలను వివరించారు.

**బి2సి - ప్రభుత్వం నుండి ప్రజలకు :** ఈ విధానంలో ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వినిమయ కల్పన జరుగుతుంది. ఇది ప్రజలకు అందుబాటులోకి వచ్చే ప్రభుత్వ సేవలను విస్తృత పరుస్తుంది.

- ప్రభుత్వంలో ఎప్పుడూ (24 గంటలు, వారం రోజులు) సేవలు ఎక్కడ అయినా అందుబాటులో ఉంటాయి. దీని ప్రాథమిక ఉద్దేశ్యం ప్రజలు - ప్రభుత్వం స్నేహంగా మెలగడం.

**బి2బి - ప్రభుత్వం నుండి వ్యాపారం:** ఇందులో ఇ-గవర్నెన్స్ ఉపకరణాలను వ్యాపారులకు మద్దతు ఇచ్చుటకు ఉపయోగిస్తారు. ఈ విధానంలో ప్రభుత్వం మరియు వ్యాపారులకు మధ్య ఎలాంటి అడ్డంకులు ఉండవు. బి2బి లావాదేవీలు ప్రధానంగా లైసెన్స్‌కి అనుమతులు జారీ చేయడం, రెవిన్యూ సమీకరణాల పై అధ్యయనం జరుగును.

**జి2జి - ప్రభుత్వం నుండి ప్రభుత్వానికి:** ప్రభుత్వ విధివిధానాలు రూపురేఖలు మార్చడంలో ఐటిసిని ఉపయోగించడం జరుగును. ప్రభుత్వశాఖల మధ్య సమాచార ప్రవాహం మరియు ప్రభుత్వ సేవలను మరింతగా విస్తృతం చేయడం.

**జి2ఇ - ప్రభుత్వం నుండి ఉద్యోగులు :** పెద్ద మొత్తంలో ఉద్యోగాలను కల్పించేది ప్రభుత్వం మాత్రమే. అందు వల్ల ఉద్యోగుల్లో పరస్పర అన్యోన్య సంబంధాలు కొనసాగించడం ప్రభుత్వానికి తప్పనిసరి. దీనిద్వారా ఉద్యోగులలో సంతృప్తి పెరుగుతుంది.




**జాతీయ ఇ-పాలన ప్రణాళిక :** సమాజంలో పేదరిక వర్గాలు వారికి కూడా సమాచార సాంకేతిక పరిజ్ఞాన ఫలాలు అందించడానికి వారికి పౌరసేవలు పారదర్శకంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా భారత ప్రభుత్వం 1990 చివరలో ఇ-పరిపాలనను ప్రవేశపెట్టింది.

- ఇ-పరిపాలనను వేగవంతం చేయుటకు 27 మిషన్ మోడ్ ప్రాజెక్టులు మరియు 8 కాంపోనెంట్స్‌తో జాతీయ ఇ-పరిపాలనా ప్రణాళిక (ఎన్ఇజిపి) ను 2006 మే 18న కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

**జాతీయ ఇ-పరిపాలన ప్రణాళిక లక్ష్యం :** ఎన్ఇజిపి పౌరులకు, వ్యాపారులకు ప్రభుత్వ సేవలను మెరుగ్గా అందించాలనే లక్ష్యముతో జాతీయ ఇ-ప్రణాళికను ప్రారంభించారు.

- సామాన్య మానవులకి అతను నివసించే చోటే ఉమ్మడి సేవా కేంద్రాల ద్వారా అన్ని ప్రభుత్వ సేవలను అందించేటట్లు చూడాలి.

**ప్రజలకు చేరువ చేయడం :** గ్రామీణ ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ లక్ష్యాన్ని రూపొందించడం జరిగింది.

- గ్రామీణ ప్రాంతాలలోని పౌరులను చేరుకొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా స్థాపించబడి నెట్‌వర్క్ ద్వారా సమితి స్థాయివరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఉమ్మడి సేవాకేంద్రాలను అనుసంధానం చేయుటకు జాతీయ ఇ-పరిపాలన ప్రణాళిక అవకాశాన్ని కల్పించింది.

**ఉమ్మడి సేవా కేంద్రాలు :** గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ సేవలను పొందాలంటే వారు సుదీర్ఘ ప్రయాణం చేయవలసి ఉంటుంది. సామాన్య ప్రజలు ప్రభుత్వ సేవలు పొందుటకు ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ సమస్యలు అధిగమించడానికి జాతీయ ఇ-పరిపాలనా ప్రణాళిక (ఎన్ఇజిపి)ని రూపొందించారు. దీని ద్వారా

- ప్రతి 6 గ్రామాలకు ఉమ్మడి సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసారు.
- ఒక కంప్యూటర్, ఇంటర్‌నెట్ సౌకర్యం ఉంటే కేంద్రం ద్వారా ప్రజలు ప్రభుత్వసేవలను పొందవచ్చు. ఎప్పుడైనా, ఎక్కడైనా అనే ప్రాతిపదికన సేవలందించుటకు ఇ-పరిపాలనను రూపొందించారు.
- ఇ-పరిపాలన ద్వారా ప్రజలు తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో పౌర సేవలను పొందుతారు.
- ఈ విధంగా ఇ-పరిపాలన పేదరికాన్ని తగ్గించుటకు సమాజంలో సాంఘిక, ఆర్థిక అసమానతలు తగ్గించడానికి ఇది సహాయపడుతుంది.

**ఇ-పరిపాలన అంశాలు :** ఉమ్మడి మౌలిక వసతులు, రాష్ట్ర సమాచార కేంద్రాలు, ఉమ్మడి సేవాకేంద్రాలు, ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ గేట్‌వేలు మరియు ఆధారిత మౌలిక వసతులు.

**పరిపాలన:** సమర్థులైన అధికారుల నేతృత్వంలో జాతీయ ఇ-పరిపాలన ప్రణాళికను రూపొందించారు.

పరిపాలనను నాణ్యత కోసం వివిధరకాల సాంకేతిక చర్యలను చేపట్టినారు.

**కేంద్రీకృత ప్రభుత్వం :** పౌర కేంద్రీకృత దృక్పథంతో వివిధరకాల ఇ-పరిపాలన కార్యక్రమాలను అభివృద్ధి చేసారు. ఒక కేంద్రీకృత ప్రయత్నంగా ఇ-పరిపాలనను వికేంద్రీకృత విధానములో ప్రోత్సహిస్తున్నారు.

- జాతీయ ఇ-పరిపాలన ప్రణాళిక అమలులో అనేక సంస్థలు కలిసి ఉంటాయి.

**ఇ-గవరన్నెన్స్ వల్ల లాభాలు :**

- ఉత్తమ రీతిలో సేవలు ప్రజలకు అందుతాయి.
- వాణిజ్య మరియు పారిశ్రామికవేత్తలతో ఉన్నత స్థాయిలో పరిచయాలు జరుగును.
- సమాచారం అందుబాటులో ఉండుట ద్వారా ప్రజలకు సాధికారత కల్పించవచ్చు.
- సమర్థవంతమైన ప్రభుత్వమును ఏర్పరచవచ్చు.
- పరిపాలనలో అవినీతి జరగదు.
- పరిపాలనలో పారదర్శకత ఉంటుంది.
- ప్రజలకు వ్యాపారులకు సౌకర్యంగా ఉంటుంది.
- ఖర్చులు బాగా తగ్గి ఆదాయం బాగా పెరుగును.
- పరిపాలన మరింత చట్టభద్రత కలుగును.
- పరిపాలన విభాగంలో పేపర్ పని విధానం తగ్గును.
- వివిధ పాలనాస్థాయిలలో ఉత్తమ ప్రణాళిక రూపకల్పన జరుగును.
- పరిపాలనా విభాగంలో పౌరుల భాగస్వామ్యం పెరుగును.
- ప్రభుత్వ యాజమాన్యం మరియు ప్రజల మధ్య సంబంధాలు పెరుగును.
- పరిపాలనా విభాగమును పునర్నిర్మాణము చేయుటకు వీలు కలుగును.

**ప్రాక్టీసు ప్రశ్నలు :**

**1. జాతీయ ఇ-గవర్నెన్స్ ప్రణాళిక చేపట్టే మిషన్ మోడ్ ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వ కేటగిరి క్రింద రాని అంశం ఏది?**
ఎ. బ్యాంకింగ్ బి. ఆదాయపన్ను
సి. సెంట్రల్ ఎక్సైజ్ డి. వ్యవసాయం

**2. ప్రభుత్వ సంస్థలు ఐటిని ఉపయోగించడం ద్వారా పౌరులు, వ్యాపారులు మరియు ఇతర ప్రభుత్వ రంగాలలో సంబంధాలను సంపూర్ణంగా మార్చివేయగలగడమే ఇ-గవర్నెన్స్ అని తెలిపింది?**
ఎ. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బి. ప్రపంచ బ్యాంక్
సి. UNICEF డి. UNESCO

**3. జాతీయ ఎలక్ట్రానిక్ పాలన ప్రణాళిక ఏ దేశంలో అమలులో ఉంది?**
ఎ. అమెరికా బి. పాకిస్తాన్
సి. బంగ్లాదేశ్ డి. భారతదేశం

**4. ఎలక్ట్రానిక్ పాలనా దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలు ఏవి?**
ఎ. పౌర అనుకూల రవాణా సేవలు బి. మీ సేవ
సి. తెలంగాణా రవాణా ఆన్‌లైన్ డి. పైవన్నీ

**5. స్మార్ట్ గవర్నెన్స్‌కు సంబంధించిన అంశాలలో క్రింది వాటిలో ఏది లేదు?**
ఎ. నైతిక పాలన బి. స్పందనాత్మక పాలన
సి. ప్రజాపాలన డి. జవాబుదారీ పాలన

**6. ఎలక్ట్రానిక్ పాలనా నమూనాలు ఈ క్రింది వాటిలో ఏవి?**
ఎ. ప్రభుత్వం నుండి పౌరులకు
బి. ప్రభుత్వం నుండి వ్యాపార రంగానికి
సి. ప్రభుత్వం నుండి ప్రభుత్వానికి
డి. పైవన్నియూ

జవాబులు : 1)డి, 2)బి, 3)డి, 4)డి, 5)సి, 6)డి



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering College, Angallu

ఏఎస్ఓ, బ్యాంక్ ఎగ్జామ్ స్పెషల్

# ఆర్థిక గణాంకశాస్త్రము

ప్రాక్టీస్ ప్రశ్నలు

(గత వారం తరువాయి...)

**47. బాహుళక విలువను నిర్ణయించుటలో ఇది ఒక పద్ధతి**
ఎ. బాహుళకము=3మధ్యగతము-2మధ్యగతము
బి. బాహుళకము=2మధ్యగతము-3అంకమధ్యమము
సి. బాహుళకము=3మధ్యగతము+2అంకమధ్యమము
డి. బాహుళకము=2మధ్యగతము-2మధ్యగతము

**48. లాస్పేయర్ సూచీ సంఖ్య దేనిపై ఆధారపడి ఉంటుందంటే**
ఎ. ఇతర అంశాలు
బి. ఆధార, వర్తమాన సంవత్సరాల సగటుపై
సి. వర్తమాన సంవత్సర భారాలు
డి. ఆధార సంవత్సర భారాలు

**49. క్రింది వాటిలో ఏది ఎక్కువ స్థిరత్వ భావం లేని సగటు**
ఎ. అంకమధ్యమము బి. బాహుళకము
సి. హరమధ్యమము డి. గుణమధ్యమము

**50. వైషమ్య గుణక విలువ ఋణాత్మకం అయినపుడు**
ఎ. Q3+Q1<2Q2
బి. Q3+Q1<2Q1 సి. Q3+Q1>Q2
డి. Q3+Q1=2A

**51. గుణాత్మక సంబంధ దత్తాంశానికి చిక్కిన సరైన సగటు ఏది?**
ఎ. అంకమధ్యమము బి. హరమధ్యమము
సి. గుణమధ్యమము డి. పైవేవి కావు

**52. కేంద్ర స్థానవిలువల యందు స్థితి పరమైన సగటు**
ఎ. గుణమధ్యమము బి. మధ్యగతము
సి. అంకమధ్యమము డి. హరమధ్యమము

**53. సర్వేయొక్క పరిధి దీనిపై ఆధారపడి ఉంటుంది.**
ఎ. లక్ష్యం బి. వనరులు
సి. లభించే సమయం డి. పైవన్నీ

**54. ద్వితీయ దత్తాంశానికి కొన్ని వనరులు ఉంటాయి. అవి**
ఎ. ప్రభుత్వం యొక్క రహస్య రికార్డులు
బి. ఒక సంస్థ చేసిన సర్వేనందు పొందిన దత్తాంశం
సి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రిపోర్టులు, ప్రచురణలు
డి. సంస్థ యొక్క అంతర్గత రికార్డులు

**55. ఒక మంచి సూచీ సంఖ్య క్రిందివాటిని తృప్తి పరుచును**
ఎ. యూనిట్ టెస్ట్
బి. ఫ్యాక్టర్ రివర్సబుల్ టెస్ట్ సి. టైం రివర్సబుల్ టెస్ట్ డి. పైవన్నీ

**జవాబులు :**
47)ఎ, 48)డి, 49)బి, 50)డి, 51)ఎ, 52)బి, 53)డి, 54)సి, 55)డి

సూర్య



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జూన్ 10 - జూన్ 16**

- ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్(ఏఎన్సీ), ప్రతిపక్ష పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా సిరిల్ రామాఫోసా రెండోసారి ఎన్నియ్యారు.
- ఇటలీ వేదికగా జరుగుతున్న జీ7 సదస్సు లో ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమర్ జెలెన్స్కీతో భేటీ అయ్యారు. కెనడా ప్రధాని జస్టిన్ జస్టిన్ ట్రూడో మాట్లాడుతూ.. ముఖ్యమైన అంశాలపై భారత్‌తో కలిసి పనిచేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు.
- ఏడు దేశాల జీ7 శిఖరాగ్ర సదస్సు విజయవంతంగా ముగిసినట్టు సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ప్రకటించారు.
- రష్యా భూభాగాలుగా తాము ప్రకటించుకొన్న నాలుగు ప్రాంతాల నుంచి సైనిక దళాలను ఉపసంహరించుకొని, నాటోలో చేరాలన్న ఆలోచనను ఉక్రెయిన్ విరమించుకొంటే కాల్పుల విరమణను వెంటనే అమలు చేస్తామని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు.
- ఆఫ్రికా దేశం మలావీలో విమానం పర్వత ప్రాంతంలో కుప్పకూలటంతో అందులో ప్రయాణిస్తున్న మలావీ ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా సహా 10 మంది దుర్మరణం చెందారు.
- ఫ్రాన్స్ పార్లమెంటు దిగువ సభ నేషనల్ అసెంబ్లీని ఆ దేశాధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రన్ రద్దు చేశారు.
- సూర్యరశ్మి, థర్మల్ రేడియేషన్ నుంచి రక్షణ కల్పించి శరీరాన్ని చల్లగా ఉంచే వస్త్రాన్ని షికాగోలోని ప్రిజర్ స్కూల్ ఆఫ్ మాలిక్యులర్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.
- అంతరిక్ష కేంద్రంలోఎంటిరోబ్యాక్టర్ బుగండెన్సిస్ బ్యాక్టీరియా ఉన్నట్లు నాసా శాస్త్రవేత్తలు చెప్పారు.
- ఇటలీలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్క రించిన కొద్ది గంటలకే ఖలిస్థానీ తీవ్రవాదులు ధ్వంసం చేశారు.
- రష్యా, బెలారస్ క్రీడాకారులు పారిస్ వేదికగా జరగే ఒలింపిక్స్‌లో 'తటస్థ హెూదా'లో తమ దేశ జెండా లేకుండా పాల్గొనేందుకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) అంగీకరించింది.

## రాష్ట్రీయం

**జూన్ 10 - జూన్ 16**

- ఏపీ సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు 5 అంశాల అమలుపై సంతకాలు చేశారు. వాటిల్లో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ ప్రకటన విడుదల చేసేందుకు తొలి సంతకం చేశారు. రెండోది ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు ఫైల్‌పై పెట్టారు. సామాజిక భద్రత పింఛన్లను రూ.4వేలకు పెంచుతూ మూడో సంతకం చేశారు. యువతలో నైపుణ్యాలు పెంచి ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు స్కిల్ సెన్సస్‌పై నాలుగో సంతకం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరిస్తూ ఐదో సంతకం చేశారు.
- నిజామాబాద్ జిల్లా యువ రచయిత రమేశ్ కార్తీక్ నాయక్(26)కు కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం లభించింది.
- తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది ప్రసూతి మరణాలు తగ్గినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది. 2022-23లో 340 మరణాలు నమోదుకాగా, 2023-24లో 260కి తగ్గినట్టు తెలిపింది.
- తిరుమల, తిరుపతి దేవస్థానం నూతన ఈవోగా సీపియర్ ఐఏఎస్ అధికారి శ్యామలరావు బాధ్యతలు స్వీకరించారు.







## జాతీయం

**జూన్ 10 - జూన్ 16**

- భారత సైన్యం అమ్ముల పొదిలోకి మరో అత్యాధునిక ఆయుధం 'నాగాస్త్ర-1' చేరింది. ఆయుధ, రక్షణ వ్యవస్థ స్వావలంభనలో భాగంగా దేశీయంగా తొలిసారిగా అభివృద్ధి చేసిన సూసైడ్(ఆత్మాహుతి) డ్రోన్ 'నాగాస్త్ర-1' ఆర్మీ చేతికి అందింది. నాగాస్త్ర-1ను మహారాష్ట్ర నాగ్‌పూర్‌లోని సోలార్ ఇండస్ట్రీస్ కంపెనీ అభివృద్ధి చేసింది.'నాగాస్త్ర-1' బరువు బరువు- 9 కిలోలు, 1 కిలో పేలుడు పదార్థాలు మోసుకెళ్లే సామర్థ్యంగల దీని పరిధి- 15-30 కిలోమీటర్లు.
- ఒడిశా తొలి బీజేపీ సీఎంగా మోహన్ చరణ్ మాఝీ ప్రమాణ స్వీకారం చేశారు.
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు.
- తదుపరి ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీని కేంద్ర ప్రభుత్వం నియమించింది.
- సిక్కిం ముఖ్యమంత్రిగా 'సిక్కిం క్రాంతికారి మోర్చా (SKM) అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ తమాంగ్ ప్రమాణస్వీకారం చేశారు.
- జమ్ము కశ్మీరు కేంద్ర పాలిత ప్రాంతంలోని అన్ని పాఠశాలల్లోనూ ఉదయపు ప్రార్థనలను జాతీయ గీతంతో ప్రారంభించాలని పాఠశాల విద్యా శాఖ ఆదేశించింది



- ఈ ఏడాది వివిధ భాషల్లో అత్యుత్తమ రచనలు చేసిన రచయితలకు యువ, బాల సాహిత్య పురస్కారాలను ప్రకటించింది. ఇంగ్లీష్ రచయిత కే వైశాలీ, హిందీ రచయిత గౌరవ్ పాండే సహా 23 మంది రచయితలను యువ సాహిత్య పురస్కార అవార్డులకు ఎంపిక చేసింది. జావేద్ అంబర్ మిషాబీకి ఉర్దూలో యువ సాహిత్య పురస్కారం లభించగా, బాల సాహిత్య పురస్కారం అందుకున్న వారిలో పీ చంద్రశేఖర్ ఆజాద్(తెలుగు), షాంశూల్ ఇస్లామ్ ఫరూఖీ(ఉర్దూ) ఉన్నారు.
- బీఎస్పీ మాజీ ఎమ్మెల్సీ, గ్యాంగ్‌స్టర్ హాజీ ఇక్బాల్‌కు చెందిన గ్లోబల్ యూనివర్సిటీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసింది.
- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులతోపాటు ఓ జవాన్ మృతిచెందాడు.
- రాజస్థాన్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంట్‌లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కేటాయించారు.
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరుగుతాయి.
- అరుణాచల్ ప్రదేశ్ సీఎంగా వరుసగా మూడోసారి బీజేపీ నాయకుడు పెమా ఖండూ ప్రమాణస్వీకారం చేశారు.
- ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ పేరు జ్యోతిర్మఠ్‌గా మార్చారు.
- జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్ ను మూడవసారి నియమించారు.
- ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) బుధవారం విడుదల చేసిన లింగ వ్యత్యాస సూచీలో భారత్ ఈ ఏడాది రెండు స్థానాలు దిగజారి 129వ స్థానంలో నిలిచింది.
- పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద వ్యవస్థగా ఎదిగింది, సోలార్ విద్యుత్ సామర్థ్యంలో నాలుగో స్థానంలో ఉంది.
- భారత మహిళా జట్టు ఓపెనర్ స్మృతి మంధాన వన్డేల్లో ఆరో సెంచరీతో 7 వేల పరుగుల క్లబ్‌లో చేరి ఈ ఫీట్ సాధించిన రెండో మహిళా క్రికెటర్‌గా నెలకొల్పింది. మిథాలీ 10,868 పరుగులతో మొదటి స్థానంలో ఉంది.

## విద్య, ఉద్యోగ సమాచారం

**16,347 పోస్టులతో మెగా డీఎస్సీ!**

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు జూన్ 13 బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు.. తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టారు. మొత్తం 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను త్వరలో విడుదల చేయనున్నారు. గత సర్కార్ వెలువరించిన పాత డీఎస్సీని రద్దు చేశారు. ఈ ఏడాది డిసెంబరు 31 నాటికి డీఎస్సీ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డీఎస్సీ ప్రకటన నుంచి పోస్టుల భర్తీ వరకు మొత్తం ప్రక్రియను 6 నెలల్లోపే పూర్తి చేస్తారు. ఈ నేపథ్యంలో త్వరలో నోటిఫికేషన్, దరఖాస్తు, పరీక్ష తేదీలు వివరాలతో పూర్తి సమాచారం వెలువడనుంది. 2024 ఎన్నికల ముందు 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రకటన ఇవ్వగా 4,72,487 మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఎన్నికల కోడ్ కారణంగా అది వాయిదా పడింది. ప్రస్తుతం 16,347 టీచర్ పోస్టులు భర్తీకి సిద్ధంగా ఉండటంతో పోటీ అధికంగా ఉంటుంది.

**కేటగిరిల వారీగా పోస్టుల వివరాలు**

- మొత్తం ఖాళీలు 16,347
- సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ) పోస్టులు: 6,371
- పీఈటీ పోస్టులు: 132
- స్కూల్ అసిస్టెంట్స్ పోస్టులు: 7725
- టీజీటీ పోస్టులు: 1781
- పీజీటీ పోస్టులు: 286
- ప్రిన్సిపల్స్ పోస్టులు: 52

**గ్రూప్- II సర్వీసుల ఎడిట్ ఆప్షన్**

- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్- II సర్వీసుల రిక్రూట్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ అప్లికేషన్ ఫాంలో ఏవైనా తప్పులు దొర్లితే వాటిని సరిచేసుకునే సుదపాయం కల్పించింది. ఈ ఎడిట్ ఆప్షన్‌ను జూన్ 20వ తేదీ సాయంత్రం 5 గంల వరకు కమిషన్ వెబ్‌సైట్లో అందుబాటులో ఉంటుంది.
- అభ్యర్థులు తమ వివరాలను ఎంటర్ చేసి ఆన్‌లైన్ అప్లికేషన్‌లో తాము చేసిన ప్రతి ఎంట్రీని సరిచూసుకొని, అవసరమైన చోట దిద్దుబాట్లు చేసుకోవచ్చు. ఇప్పుడు ఇచ్చిన ఎడిట్ ఆప్షన్ ద్వారా మాత్రమే అభ్యర్థులు తమ వివరాలను సరిచేసుకోవాలని, ఆ తర్వాత అప్లికేషన్‌ను సవరించడానికి వచ్చే అభ్యర్థనలను స్వీకరించబోమని టీజీపీఎస్సీ తెలిపింది. అప్లికేషన్‌ను సవరించిన తర్వాత అభ్యర్థులు తమ అప్లికేషన్ ప్రింట్ తీసుకోవాలి.

**తెలంగాణ సీపీగెట్ జులై 5 నుంచి**

- తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఎంఏ, ఎంకాం, ఎంఎస్‌సీతోపాటు ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ తదితర కోర్సుల్లో చేరేందుకు నిర్వహిస్తున్న సీపీగెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు జూన్ 17 తో ఆన్‌లైన్ దరఖాస్తు గడువు ముగిసింది. సీపీగెట్‌కు ఇప్పటివరకు 52 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ సీపీగెట్ 2024 పరీక్ష జులై 5న జరగనున్నాయి.

**తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఆన్సర్ కీ**

- తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఆన్సర్ కీ విడుదలైంది. టీజీపీఎస్సీ ఐడీ, హాల్‌టికెట్ నంబర్, పుట్టినరోజు వివరాలు అధికారిక వెబ్‌సైట్లో నమోదు చేసి ఆన్సర్ కీ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 'కీ' పై అభ్యర్థుల అభ్యంతరాలను జూన్ 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలు కేవలం ఇంగ్లిష్ భాషలో మాత్రమే స్వీకరిస్తారు.

**ఐసెట్ పరీక్ష ఫలితాలు**

- 2024-25 విద్యా సంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి జూన్ 5, 6 తేదీల్లో నిర్వహించిన ఐసెట్ పరీక్ష ఫలితాల్లో 91.92% మంది ఉత్తీర్ణత సాధించారు.

తెలంగాణ ఐసెట్ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 86,156 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 77,942 మంది పరీక్ష రాశారు. వారిలో 71,647 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ సారి మొత్తం 42,939 సీట్లు ఉన్నాయి. కౌన్సెలింగ్ నాటికి మరికొన్ని పెరిగే అవకాశం ఉంది. కౌన్సెలింగ్ తేదీలను త్వరలో వెల్లడిస్తారు.

**యధాతథంగా నీట్ కౌన్సెలింగ్**

- నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. వెబ్ కౌన్సెలింగ్‌పై స్టే ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. జులై 6వ తేదీ నుంచి నీట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. నీట్ ఫలితాల్లో 1500 మందికి పైగా అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను తొలగిస్తామని వారికి మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తామని ఎన్‌టీఏ సుప్రీంకోర్టుకు తెలిపింది.

బీహార్‌లో నీట్ యూజీ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు అందుకు కొందరు అభ్యర్థులు రూ.30 లక్షల చొప్పున ముడుపులు చెల్లించినట్లు ఆరోపణలొచ్చాయి. అయితే దీనిని కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిరాధార వార్తలని తోసి పుచ్చాయి.

**అడ్మిషన్లు రద్దు చేసుకుంటే ఫీజును పూర్తిగా తిరిగి ఇచ్చేయాలి**

- కళాశాలలు,విశ్వవిద్యాలయాల్లోఅడ్మిషన్లు/ మైగ్రేషన్స్‌ను సెప్టెంబరు 30 నాటికి రద్దు చేసుకున్న విద్యార్థులకు వారు చెల్లించిన ఫీజును పూర్తిగా తిరిగి ఇచ్చేయాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తెలిపింది. అక్టోబరు 31నాటికి రద్దు చేసుకున్నవారికి రూ.1,000కి మించకుండా తగ్గించుకుని, మిగిలిన ఫీజును తిరిగి ఇచ్చేయాలని చెప్పింది.

**ఏటా రెండుసార్లు అడ్మిషన్లు**

- విదేశాల్లోని విశ్వవిద్యాలయాల తరహాలోనే ఇక నుంచి దేశంలోని యూనివర్సిటీల్లో, ఉన్నత విద్యా సంస్థల్లో కూడా ఏటా రెండుసార్లు అడ్మిషన్లు జరపాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తెలిపింది.